

# ప్రతిమ

– కుసుమా పైడిపాల

పుష్య మాసం చలి...

వచ్చని ఆకుల్లోంచి మంచు బిందువులు మంచిము త్యాల్లా రాలిపడుతున్నాయి.

కిటికీలో నుండి ప్రకృతి సౌందర్యాన్ని తిలకిస్తున్న కౌశిక్‌దృష్టి వీధిలో పాచిపని చేస్తున్న రంగినడుం మీద ఆడుకుంటున్న ఆరునెలలు పసికిందు మీద పడింది.

చాలీచాలనీ చీరతో బిడ్డని నడుముకి బిగించుకొని కట్టుకొంది. కౌశిక్ చిన్నప్పటినుండి, రంగి వాళ్ళ యింట్లో నే పనిచేసేది. భర్త రావుడు వయసులో చనిపోతే కష్టపడి నాలుగిళ్ళలో పాచి పనిచేసి, ఎనమండుగురు పిల్లలని పెంచి పెద్దచేసింది. పెద్దపిల్లలు ఐదుగురు మగపిల్లలు కావడంచేత పదిఏళ్ళు రాగానే పెద్దరైతుల దగ్గర పాలికాపులుగా కుదిర్చింది.

భర్త హయాంలోనే ముగ్గురు ఆడపిల్లలకి పెళ్ళిళ్ళు చేసింది.

ఒక ఆడపిల్ల బిడ్డ తల్లయ్యాక ధనుర్వాతం కమ్మి చనిపోతే, అల్లుడు పట్టించుకోకపోవడంతో ఆ పిల్లను తనదగ్గరే ఉంచేసుకుంది.

మనవరాలి బాధ్యత రంగి తీసుకుందని కొడుకుల కి... కోడళ్ళకి కక్షగా ఉంది.

రంగి కొడుకులు... కోడళ్ళు కూడా పొలం పనుల్లోకి వెళతారు.

రెక్కాడితేగాని డొక్కాడని జీవితాలు.

కష్టపడిన నాలుగురాళ్ళతో మనవరాలి పెళ్ళి చే సింది. పట్నంలో ఏదో ఫ్యాక్టరీలో పని చేస్తున్నాడని పిల్ల సుఖపడుతుందని ఎంతో పొంగిపోయిన రంగి ఆశలు పెళ్ళయిన మూణ్ణాలకే ముక్కలయ్యాయి.

మనవరాలి అత్తింటి వాళ్ళకి రంగి కొద్దోగొప్పో అప్పు చేసి పెట్టిన బిడ్డసారె వాళ్ళకి తృప్తి కలిగించలేదు. వాళ్ళ కోరికలకి,కాఠిన్యానికి అగ్నికి ఆహుతయింది రంగి మనవరాలు.

రంగి వెళ్ళేటప్పటికి కనీసం శవం కూడా మిగలలేదు.

హత్యను ఆత్మహత్యగా నిరూపించి శవం లేకుండా చేశారు.

'మనవరాలు వదిలిపెట్టిన పసికందుని పెంచు కుంటావా... ఎక్కడన్నా పారేయమంటావా' మనవరాలి మొగుడు అడిగినప్పుడు వాళ్ళ దుర్మార్గం తెలిసి పెంచ డానికే, నిర్ణయించుకొంది.

మళ్ళీ కొడుకులు... కోడళ్ళ యుద్ధం.

రెక్కలని నమ్ముకున్న రంగి వాళ్ళ మాటలని లెక్కచె య్యలేదు. కౌశిక్ షాపుకి టైమ్ అవడంవల్ల త్వరత్వరగా స్నానం చెయ్యడానికి మేడమెట్లు దిగారు.

భార్య సునంద దేవుడిగదిలో సుప్రభాతం చెవులు చిల్లులు పడేలా చదివేస్తోంది.

చిన్నపిల్ల కవిత పెద్దపిల్ల సరితని మెడను వంచేసి కొడుతోంది.

పిల్లాడు శ్రీచంద్ర గ్లాసులోని నీళ్లు ఒలకపోసి అందు లోనే చప్పట్లు కొడుతున్నాడు.

పెద్ద పిల్లలిద్దరినీ విడదీసి పిల్లాడిని ఇంకోచోట పడుకోబెట్టి పెరట్లోకొళ్ళాడు కౌశిక్.

నూతి దగ్గర రంగి అంట్లు తోముతోంది. మునిమను మణ్ణి చెట్టుకు గుడ్డ వ్రేలాడదీసి అందులో పడుకోబె ట్టింది. ఏడ్చినప్పుడల్లా ఊయల ఊపుతోంది.

ఆదృశ్యం చూసిన కౌశిక్ మనసంతా కెలికినట్ల యింది. తల్లి ఉండగా రంగిని లోపలికి రానిచ్చేది కాదుకాని పరుషంగా మాటలతో... చేతలతో వేధించేది కాదు.

## వనిత మాటల కొలువు-149

సరైన సమాధానం :

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 వే | 2 మ | 3 న | ■ | 4 బం | 5 గా | ర | 6 ము |
| 7 త | స్మ | య | 8 మ | ■ | యు | ■ | ఖ్య |
| న, | ■ | 9 స | డి | 10 రా | త్రి | ■ | మం |
| 11 ము | 12 ద | ము | ■ | జు | ■ | 13 తం | త్రి |
| ■ | య | ■ | 14 ప్రా | ■ | 15 యా | త్ర | ■ |
| 16 తై | ■ | 17 అ | సు | రా | గ | ము | ■ |
| 18 ల | ల | , న | ■ | ■ | ము | ■ | 19 పా |
| ము | ■ | 20 ల | ఘు | పు | ■ | 21 తై | లు |

నిబంధనలను అనుసరిస్తూ, ఈ సమాధానంతో సరిపోయే సమాధానం రాసినవారు ఇద్దరు. వారు :

1. ఆలపర్తి హైమవతి, నందివెలుగు
2. కె. కల్యాణి, కావలి

బహుమతి మొత్తం రూ. 200 లు వీరికి సమానంగా పంచి, అందజేస్తున్నాము.

కడుపునిండా తిండి పెట్టేది. ఏడాదికి మూడు, నాలుగు పాత చీరలు యిచ్చేది.

సునంద మనస్తత్వం పూర్తిగా విరుద్ధం. పట్నవాసం జీవితానికి అలవాటుపడ్డ సునందకు వాళ్ళ ఆకలిని గమనించే జాలి... ఓపిక కూడా లేవు. కాని విపరీతమైన ఆచారంమటుకు ఆమె నరనరాల్లో జీర్ణించుకుపోయింది.

ఎన్నోసార్లు కౌశిక్ హెచ్చరించేవాడు. పనిచేసే వాళ్ళు కూడా మనుమ్యలేనని మానవత్వంతో ఆదరించమని!

కాని సునంద ఎప్పుడూ తనమాట లెఖ్ఖచేయదు.

పైగా లోకం తెలియని వెర్రివాడిలా జమకడుతుంది.

డబ్బులు యిస్తున్నాం... పని చెప్పాలన్న దృష్టేకానీ వాళ్ళ కష్టాన్ని కాస్త అయినా గ్రహించదని కౌశిక్ బాధ...

రంగి అంట్లు తోమి, మొక్కలకు నీళ్ళు పోస్తోంది. కౌశిక్ స్నానంచేసి డ్రస్ చేసుకున్నాడు. కాని భార్య టిఫిన్ తెచ్చే సూచన ఏమీ కనిపించక వంటింట్లోకి వచ్చాడు.

దొడ్లో దృశ్యం చూసి కొయ్యాబారిపోయాడు కౌశిక్.

"ఏయ్ సన్యాసి ముండా... ఆ దరిద్రపు వెధవని... పడిపోతే నువ్వు లేవదీస్తావా? నీ పుట్టుక ఏమిటే? వాడి పుట్టుక ఏమిటి"

అంటూ పెద్దపిల్ల సరిత జుట్టుని రెండుచేతుల మధ్య బిగించి అట్లకాడతో వాతలు పెడతోంది.

"అమ్మగారూ! నా మాట యినండి. పాపిట్టిదాన్ని. నా గురించి సిన్నబిడ్డకి సిచ్చ ఎయ్యకండమ్మా! మీకు దణ్ణం ఎడతాను! పోరడు—

"నిద్రోతున్నాడని మొక్కలకి నీళ్ళు పోత్తునానమ్మా. లేతశరీరం. తట్టుకోలేదు. నేను సూడలేకపోతున్నా తల్లీ! ఈసారికి కనికరించండి."

"ఛీ! నోర్ముయ్. పిల్లాడిని వదిలేసింది చాలక నీతులొకటి. నీ మనవడ్ని ఈ రోజు నుండి పనిలోకి తీసుకొస్తే మర్యాదదక్కదు."

"అలాగే తల్లీ. తప్పయిపోనాది. మీ బిడ్డల్ని తాకను. ఆరేసిన మీ కోకల్ని ముట్టుకోను. పోరడ్ని మీ కాడకి తీసుకురాను తల్లీ"

తల్లి పెట్టిన వాతలకి తట్టుకోలేక కూతురు వేసిన కేకలకి కౌశిక్ గుండె నీరయింది.

గుప్పెడు మెతుకులు తింటున్న నేరానికి బండెడు చాకిరి చేస్తున్నా సునంద మూర్ఖంగా ప్రవర్తిస్తున్నందుకు మండిపడ్డాడు కౌశిక్.

"నీకు బుద్ధుందా? ఉయ్యాల్లోంచి పడిపోతున్న పిల్లాడిని ఎత్తుకుంటే అంటా? వాళ్ళు మాత్రం మనుమ్యలు కాదా. వాళ్ళలో వున్నది రక్తం కాదా! ఊరుకునే కొద్దీ నీ ఆగడం మితిమీరిపోతోంది. చదువుకున్నావు ఎందుకూ? ఎదుటిమనిషిని అర్థంచేసుకోలేని ఈ ఆచారాలు ఎందుకు? ఈ పూజలెందుకు?"

"చాల్లెండి. చదవేస్తే ఉన్నమతి పోయిందట. మడీ... తడీ అంటే ఏమనుకున్నారు? నిప్పును నీళ్ళతో కడిగే వంశం మనది. పూర్వం నుండీ వస్తున్న పూజల్ని... దేవుడ్ని నిందిస్తే కళ్ళుపోతాయి. చెంపలేసుకోండి."

"హు... నీతో మాట్లాడేకన్నా రాతిబొమ్మతో మాట్లాడ్డం నయం. రోజన్తమానం పూజలు—దేవుడికి నైవేద్యాలు పెట్టి, పొద్దుఎక్కేవరకు అందరి కడుపులు మాడుస్తావు. ఏవన్నా అంటే ఏడుపులు... పెడబొబ్బలూనూ, పలకని దేవుడికి పెట్టి పిలిచేకన్నా, ఆకలంటూ ఆర్తనాదం చేసేవాళ్ళకి పెడితే పుణ్యంరాదూ"

"అయ్యో! అయ్యో! దానికి వినిపిస్తే లోకువ కూడానూ చూడండి. ఈ రంగి కాకపోతే యింకో రంగి వస్తుంది. అంతేగాని ఆచారాల్ని భ్రష్టంచేస్తే వూరుకునేది లేదు."

"ఆనంబరం అయిందిగా. ఆ మధ్య మాన్పించి యింకో మనిషిని పెట్టావు. బాత్‌రూమ్‌లో ఉంగరం మరచిపోయి అది ఎత్తుకుపోయిందని నువ్వు గొడవ... దొంగతనం అంటగట్టావని గూడెం గూడెం అంతా ఏకమయి యింటిమీదికి యుద్ధానికి రాలే?"

"ఆఫ్టరాల్! ఓ పనిమనిషి కోసం యింత రాద్ధాంతం దేనికో నాకు అర్థంకావడంలేదు. డబ్బు యిస్తున్నాం. పని చేయించుకుంటున్నాం తప్పా. దాని పిల్లల్ని... మనవల్ని మనింటిదగ్గరకు తీసుకొస్తే ఎలా? యిప్పటికే బారెడు ప్రొద్దెక్కింది.

"ఆ ముదరష్టపుది చేసిన పనికి మడికట్టుకొని వంట చెయ్యాలి".

అంటూ బాత్‌రూమ్‌వైపు దారితీస్తున్న భార్య మాటలకి విస్తుపోయాడు.

అతని మస్తిష్కంలో చిన్నప్పుడు చదివిన జాషువా పద్యం మెదిలింది.

'ప్రతిమల పెండ్లి సేయుటకు వందలు వేలువ్యయింతురుగాని
దుఃఖితమతులైన పేదలపకీరుల శూన్యములైన పాత్రలనే
మెతుకు విదల్చరే భరతయేధిని ముప్పదిమూడు కోట్ల దేవ
తలెగడ్డ దేశమున భాగ్యవిహీనుల క్షుత్తులారునే'

అన్యమనస్కంగానే స్కూటర్ మీద షాపుకి చేరుకున్నాడు. కాని అతని మనసంతా ప్రొద్దున తప్పులేకపోయినా ప్రాధేయపడి దీనంగా మాట్లాడుతున్న రంగిమీదే వుంది.

ఆర్థికబలం ఉంటే తల్లి పొత్తిళ్ళలో నలగవలసిన వయస్సు వాడిది.

ఆ మధ్య ఎప్పుడో మనవడికి మంచిపేరు పెట్టమన్న రంగి మాటలకి సునంద తారాజువ్వలా పడటం అతని జ్ఞాపకాల నుండి చెరిగిపోలేదు.

'నీ మనవడిని పేరుపెట్టి పిలిస్తే ఏమయిపోతుందే. ఆడేమన్నా కాలేజీల్లో చదువుతాడా... ఉద్యోగాలు చేసి ఊళ్లేలతాడా?'

అంటూ నిరసనగా మాట్లాడిన సునందని మందలించి రంగి మనవడికి 'సంతోష్' అని పేరు పెట్టాడు.

ఆ రోజు నుండి ఏదోవంకతో రంగి మనవడిని దరిద్రుడనో... ఏడ్పుగొట్టువెధవనో తిట్టి తన కసినంతా తీర్చుకుంటుంది సునంద.

నిజానికి కొడుకులు... కోడళ్ళు పట్టించుకుని చూస్తే విశ్రాంతి తీసుకొనే వయసు రంగిది.

ఆలోచనల సుడిగుండంలో కొట్టుకుంటూనే, ఆ సాయంత్రం షాపు కట్టేసి యింటికి వచ్చాడు కౌశిక్.

ఇంటిముందు ఇరుగుపొరుగు... అదురుతున్న గుండెతో భిక్కుభిక్కుమంటూ వరండాలోకి అడుగుపెట్టిన కౌశిక్ కొయ్యలా బిగుసుకుపోయాడు.

"అమ్మ! నేనరుస్తూనే వున్నానమ్మా... మీరు యినిపించుకోలేదు. మడిస్నానం సేసి సంజదీపం ఎట్టాలని దేవుడి కాడకెళ్లారు మీరు. తానం సేస్తాను పొయ్యి అలా వుంచు అన్నారు మీరు. నేను దండెంమీది బట్టలు తీస్తున్నప్పుడు ఈలోగా బిడ్డ పొయ్యి వైపు పాక్కుంటూ పోయాడు. ముట్టుకుంటే సంపేత్తానన్నారని కేకవేశాను. దేవుడి పుత్తకం సదువుకుంటున్న మీకు యినిపించలేదు. పొయ్యికాడకి పూర్తిగాచేరి అంటుకోబోతే నేనోపలేక పోయానమ్మా—గభాల్న పిల్లాడ్ని ఎత్తి పక్కకితిరిగాను. కానీ... యీలోగా... "చీర అంతా కాలి, కాలిన మోకాలి వైపు చూసి బాధగా మూలిగింది రంగి.

'రంగి సమయస్ఫూర్తితో పిల్లాడ్ని పక్కకి లాగి, నేల మీద పడి కాలిన నూలుచీరని ఇసుకతో ఆర్పకపోయినట్లయితే ఆమె పరిస్థితి, పిల్లాడి పరిస్థితి ఏమైవుండేది?'—అప్పటికే అక్కడికి వచ్చి ఆ దృశ్యం చూసిన సునంద శరీరం జలదరించింది.

పుత్ర శోకం తప్పించిన రంగి గుండెలమీద వాలిపోయింది సునంద. కౌశిక్ చూసిన దృశ్యం అదే.

"మడి... తడి అంటూ పాకులాడి, పలకని దేవుళ్లని మొక్కుతూ, పలికినవాళ్లకి నిరసిస్తూ, కనిపించని దైవానికి నీరాజనాలు, నైవేద్యాలూ చెల్లిస్తూ... మన మధ్యనే మానవత్వాన్ని మరచి మతమౌఢ్యానికి... కులజాఢ్యానికి, సనాతనాచారాలకు విలువ యిచ్చానిన్నాళ్లూ... రంగీ" అంటున్న సునంద కి, అంత బాధలోనూ చిరునవ్వు నవ్వుతూ బాబుని అందించింది రంగి.